
# నవభూమి

## జిల్లా అనుబంధం

28 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in

# భద్రాచలం గిరిజన మ్యూజియంలో కళాఖండాలు

## పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం మార్చి 27 నవభూమి ప్రతినిధి:** ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన గిరిజన మ్యూజియం పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయటం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు సాయంత్రం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో రూపుదిద్దుకున్న పెయింటింగ్ చిత్రాలను, కళాఖండాలను, వెదురుతో తయారుచేసిన వివిధ కళారూపాలను, బాక్స్ క్రికెట్ గ్రౌండ్, గిరిజన వంటకాలకు తయారుచేస్తున్న స్టాల్స్ ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమినాడు ప్రారంభించడానికి సన్నాహాలు చేసినందున మ్యూజియం లోపల అన్ని పెయింటింగ్ చిత్రాలు, గిరిజన తెగలకు సంబంధించిన దేవతామూర్తులను ప్రతిష్టించడం జరిగిందని అలాగే ఒకటి రెండు పెయింటింగ్ చిత్రాలు తప్ప అన్ని పనులు పూర్తి అయిపోయినాయి అని, ఈ ఆదివారం లోపల మిగిలిన పనులు కూడా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అన్నారు. గోరు బంజారా సాంప్రదాయానికి సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఏమైనా ఉంటే వెంటనే వేయించాలని, పనులన్నీ పూర్తి కాగానే మ్యూజియం చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలను సదరం చేయించాలని, చిన్నారుల కొరకు ఏర్పాటుచేసిన బోటింగ్ చెరువులో అందమైన పూల మొక్కలు మరియు చిన్న చిన్న చేపల పెయింటింగ్ చిత్రాలు వేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎమ్ఓ రమణయ్య, ఎస్ ఓ భాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీఓ పవర్ వేణు, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు

# విజయవంతంగా గిరిజన మహిళకు ముక్కు దూలం శస్త్రచికిత్స








**భద్రాచలం మార్చి 27 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు ఒక నిరుపేద గిరిజన మహిళకు ముక్కు దూలం శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. చర్ల మండలం గంపన్నగూడెం గ్రామానికి చెందిన 35 సంవత్సరాల కంద శ్యామల అనే గిరిజన మహిళకు ఆరోగ్యశ్రీ పథకం కింద బైలేటరల్ పార్షియల్ లోవర్ టర్బినెక్టమీ శస్త్ర చికిత్స నిర్వహించారు. డాక్టర్ రవి బాబు జిల్లా అధికారిగా భాద్యతలు నిర్వహిస్తూనే క్రింది లెవెల్ లో శస్త్ర చికిత్స చేయడం విశేషం. భద్రాచలం ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ, ఎనస్తీసియా వైద్యులు, డాక్టర్లు, ఓటి అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు

# కుప్పకూలిన భవనం.. చికిత్సపొందుతూ మేస్త్రీ మృతి..

**భద్రాద్రి కొత్తగూడెం-నవభూమి:** భద్రాచలం లో కుప్పకూలిన భవనం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద నుంచి బయటకు తీసిన మేస్త్రీ కామేష్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. శిథిలాల కింద చిక్కుకున్న మరో మేస్త్రీ ఉపేందర్‌ను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే శిథిలాల కింద ఎంత మంది ఉన్నారనేదనిపై స్పష్టత లేదు. అయితే యజమానులు ఇద్దరు కూలీలే ఉన్నారని తెలుస్తోంది. మరోవైపు నలుగురు కూలీలు ఉన్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇద్దరు మేస్త్రీ లు నలుగురు కూలీలు ఉన్నారని సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.




# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

## ■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మార్చి 27 నవభూమి ప్రతినిధి:** యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,84,502 మెట్రిక్ టన్నుల కాగా అందులో సన్నరకం 99,729 మెట్రిక్ టన్నులు మరియు దొడ్డు రకం దాన్యం వస్తుందనే అంచనాతో 144 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దుతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దుతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. దాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు. రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని,గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లలో రైతులకు తెలియజేసే విధంగా ఎం ఎస్ పి వివరాలు, నాణ్యత ప్రమాణాలు అధికారులను సంప్రదించవలసిన వివరాలు తెలియపరచాలి. సన్న వడ్ల కౌంటర్ మరియు దొడ్డు వడ్ల కౌంటర్ బ్యానర్లను ప్రదర్శించాలి. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు మంత్ర ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే కొనుగోలు పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ పూర్తి చేసేటప్పుడు రైతు కచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంఆర్ 2024-25 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డిఆర్డిఓ విద్యచందన, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిథ్, వ్యవసాయ అధికారి బాబురావు, జిసిసి మేనేజర్ విజయకుమార్, తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నాడు.

## నాగారపు జోగు గ్రామంలో వైద్య శిబిరం



**టేకులపల్లి మార్చి 27 నవభూమి ప్రతినిధి:** మండల పరిధిలోని గుత్తి కోయ గుంపు నాగారపు జోగు గ్రామంలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు నిర్వహించి, చికిత్స, మందులు అందించారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ, మూఢనమ్మకాల మీద ఆధారపడకుండా, ఏమాత్రం అనారోగ్య సమస్యలు ఎదురైనా ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్సను తీసుకోవాలని కోరారు. మలేరియా, క్షయ, మహిళల్లో రక్తహీనత లోపం వల్ల వచ్చే అనర్థాలు, పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్లు దాని, సరి, రాంబాబు, రమేష్ బాబు, ఆశా కార్యకర్త సుగుణ పాల్గొన్నారు.

## కెటిపిఎస్ ఏడో దశ క్రీడాకారులను అభినందించిన, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ బాబు





**పాల్వంచ మార్చి 27 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి లో గల కేటీపీపీ లో ఇటీవల జరిగిన టీజీ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ షటిల్ బాడ్మింటన్, క్రికెట్ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ ను కనపర్చిన కె టి పి ఎస్ ఏడవ దశ క్రీడాకారులను గురువారం తన ఛాంబర్ లో చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ బాబు, ఎస్ఈ సివిల్ ఎస్ యుగపతి అభినందించారు. షటిల్, బాడ్మింటన్ టీం విభాగంలో ఏడవ దశ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఓపెన్ సింగిల్స్ విభాగంలో ఏడవ దశ కి చెందిన భరద్వాజ్ విజేతగా నిలిచారు, ఓపెన్ డబుల్స్ విభాగంలో ఏడవ దశ కి చెందిన భరద్వాజ్, అనిల్ కుమార్ లు విజేతగా నిలిచారు. క్రికెట్ లో కేటీపీఎస్ ఏడవ దశ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ మహేష్, కె.వి.రమణ, నరసింహ రావు, రఘువీర్, ఆరిఫ్, వెంకటేశ్వర్లు, సతీష్ లతో పాటు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు

# ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 27:** తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు రాసే 655 మంది అభ్యర్థులకు 4 పరీక్షా కేంద్రాలు, 898 మంది ఇంటర్ అభ్యర్థులకు మరో 4 పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 8 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికి అనుమతి లేవని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ గది నందు సీసీ కెమెరా ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపుకు తగిన బందోబస్తు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్. 163 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ షాపులు మూసి వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం అత్యవసర మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా, పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టాలని అన్నారు. పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలు పోస్టల్ శాఖ ద్వారా డి.ఆర్.డి.సి. సెంటర్ కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర వర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఓపెన్ స్కూల్ జిల్లా కన్వీనర్ పాపారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ టౌన్ మార్చి 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పముల తో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి మంత్రపుష్పం నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

**28న పెద్దమ్మ తల్లి ఆలయంలో రుద్ర హోమం**

మహాశివరాత్రి సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయములో 28న శుక్రవారం రుద్ర హోమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు స్వామి వారి కళ్యాణం ఆలయ ఆవరణంలో యాగశాల లో అత్యంత వైభవంగా, శాస్త్రీయతంగానిర్వహించనున్నారు. కలియుగ యుగములో సంప్రాప్తించే కష్టనష్టాల నుండి విముక్తి కలిగించే రుద్ర హోమం మని పురాణాల ద్వారా తెలుస్తుందని అన్నారు. ఈ రుద్ర హోమంలో పాల్గొనే భక్తులు ముందుగా గాని అదే రోజు గానీ రూ1,516 లను చెల్లించి గోత్ర నామములు నమోదు చేసుకుని హోమములో పాల్గొనాలని అన్నారు. హోమములో పాల్గొన్న దంపతులు శేష వస్త్ర ప్రసాదం అందజేయనున్నారు. పెద్దమ్మ గుడి దేవాలయంలో నేడు 28 న టెండర్- కం- బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్.6303408458 వారిని సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.

# సొసైటీ గోడౌన్ తనిఖీ చేసిన జేడీఏ



**కారేపల్లి,నవభూమి, మార్చి 27:** రైతులు తమ పంటల నమోదును తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. గురువారం కారేపల్లి సొసైటీ ఎరువుల గోడౌన్‌ను జేడీఏ తనిఖీ చేశారు. యూరియా, డీఏపీ నిల్వలను పీవోఎస్ (పాయింట్ ఆఫ్ సేల్స్) మిషన్ ఫిజికల్ స్టాక్‌ను పరిశీలించి సంతృప్తిని వ్యక్త చేశారు. ఈ సందర్భంగా జేడీఏ మాట్లాడుతూ పంటల నమోదు రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. తమ పంటలను ప్రభుత్వ రంగ సంస్థలకు అమ్మకానికి ఎంతో ఆన్‌లైన్ నమోదు అవసరమన్నారు. పంటల విస్తరణ అనుసరించి ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక తయారు చేస్తుందన్నారు. కారేపల్లి సొసైటీ విస్తరణ పరిధి ఎక్కువ ఉందని, రైతులకు ఎరువులు, విత్తనాలు అందించటానికి మరో రెండు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సొసైటీ కార్యదర్శికి సూచించారు. జేడీఏ వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, గోడౌన్ ఇంచార్జ్ ముండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలకు డ్రింక్స్ పంపిణీ చేసిన జక్కుల రాంబాబు





**అశ్వారావుపేట రూరల్ మార్చి 27 నవభూమి:** అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు సుమారు 100 మంది కూలీలకు కూల్ డ్రింక్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ను ఆ గ్రామానికి చెందిన జక్కుల రాంబాబు పంపిణీ చేయడం జరిగింది. జక్కుల రాంబాబు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలి అని వడిదెబ్బ తగిలే అవకాశం ఉంది కనుక చర్యలు తీసుకోవాలి కార్యక్రమంలో భాగంగా నాకు తోచిన విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశానని, ఈ కార్యక్రమమే కాదు ప్రజా అవసరాల నిమిత్తం ఏ కార్యక్రమం చేయడానికి అయినా ఈ జక్కుల రాంబాబు ప్రజలకు అందుబాటులో ఉంటాడు అని తెలియజేశారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మీ సేవలు ఇలాగే కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలియజేశారు.

## దమ్మపేట కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మారం సతీష్ కుమార్





**అశ్వారావుపేట టౌన్ మార్చి 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట కోర్ట్ నందు బార్ అసోసియేషన్ ఎలక్షన్స్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ 2025-26 సంవత్సరంకి గాను దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా అశ్వారావుపేట గ్రామానికి చెందిన మారం సతీష్ కుమార్ బాబు మరియు ప్రధాన కార్యదర్శిగా గొంది మురళి మోహన్, ఉపాధ్యక్షులుగా ముప్పిడి శ్యామ్ సుధాకర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కేటీపీఎస్ ఆరో దశ నిర్మాణ కార్మికులకు న్యాయం చెయ్యాలి

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు





**పాల్వంచ మార్చి 27 నవభూమి ప్రతినిధి:** కేటీపీఎస్ ఆరవ దశ నిర్మాణ కార్మికులకు న్యాయం చెయ్యాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం అయన పాల్వంచ కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్ లో 6 వ దశ నిర్మాణ కార్మికులు చేస్తున్న దీక్ష శిభీరాన్ని సందర్శించి, తమ మద్దతును ప్రకటించారు. అనంతరం దీక్ష చేస్తున్న 6 వ దశ నిర్మాణ కార్మికులను ఉద్దేశించి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు గతం లో 6 వ దశ నిర్మాణం లో కీలక పాత్ర పోశిషించిన కార్మికులకు నిర్మాణం అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిన జెన్కో యాజమాన్యం మాట తప్పిందన్నారు. గత ప్రభుత్వం కూడ ఈ కార్మికులకు న్యాయం చేస్తామని మాటలు చెప్పిందే, తప్ప వీరికి ఎటువంటి న్యాయం చెయ్యలేదని అన్నారు. నిర్మాణం లో ఎటువంటి సంబంధం లేని వారికీ ఆర్టిజన్ పోస్టు ఇచ్చినారని, కానీ నిర్మాణంలో ప్రాణాలకు తెగించి కష్టబడ్డ వారికీ మాత్రం న్యాయం జరగలేదని అన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి 6వ దశ కార్మికులు వారి ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న ఈ ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం బాధాకర మ న్నారు ఇప్పుడి కైనా తక్షణమే ప్రభుత్వం, జెన్కో యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపి, వారికీ న్యాయం చెయ్యాలని కోరారు. లేని పక్షంలో కార్మికులు చేసే పోరాటానికి బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, ఎస్టీ మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, 6వ దశ నిర్మాణ కార్మిక సంఘ నాయకులు వాంకుడోత్ హాథిరామ్, బి మురళి, రెహమాన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- సరియైన పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోల స్వాధీనం







**పాల్వంచ మార్చి 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, పాల్వంచ డీఎస్పీ ఆర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున పాల్వంచ పట్టణ పరిధి లోని ప్రశాంత్ నగర్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంజాయి, అనుమానిత వ్యక్తులు గురించి, వాహనాలు గురించి, తనిఖీలు నిర్వహించగా, సరియైన పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలును గుర్తించారు. అట్టి వాహనాలను స్వాధీనం చేసుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. విచారణ అనంతరం వాహనాలను సంబంధిత వ్యక్తులకు అప్పజెప్పడం జరుగుతుందని డీఎస్పీ ఆర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రశాంత్ నగర్ కాలనీ వాసులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం గంజాయి, సైబర్ నేరాల పై, యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ, కాలనీ పరిధిలో అనుమానిత వ్యక్తులు గాని, అనుచిత కార్యక్రమాలు జరిగినచో వెంటనే పోలీసు వారికి తెలపాలన్నారు. ఈ సందర్భంగా డయల్ 100 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పి ఆర్ సతీష్ కుమార్ పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సతీష్, పాల్వంచ టౌన్ ఎస్ఐ లు కె సుమన్, డి రాఘవయ్య, ఐ జీవన్ రాజు, కె కళ్యాణి, ములకలపల్లి ఎస్ ఐ రాజశేఖర్ లతో పాటు సీసీఎస్ భద్రాద్రి కొత్తగూడెం టీం, డాగ్ స్క్వాడ్, 50 మంది సిబ్బంది పాల్గొన్నారు

## "హెూలిస్టిక్ ఎడ్యుకేషన్" కు మార్గదర్శకంగా హెచ్ఆర్డి పాఠశాల

**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (నవభూమి ప్రతినిధి):** విద్యా రంగంలో విశిష్టమైన సేవలను అందిస్తూ, హెూలిస్టిక్ ఎడ్యుకేషన్ కు నూతన మార్గదర్శకంగా నిలుస్తున్న హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఈ విద్యా సంవత్సరాన్ని గొప్ప విజయంతో ముగించిందని హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధురి పేర్కొన్నారు. ఈ మేరకు హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ విద్యా సంవత్సర ముగింపు వేడుకలను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్య అనేది విద్యార్థుల ఫలితాలకు మాత్రమే పరిమితం కాదని, వారి మనో వికాసానికి, నాయకత్వ లక్షణాలకు, సమాజం కోసం మేలు చేయాలనే ఆలోచనకు పునాది వేయడమే అని అన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి కలిసి ఈ విజయాన్ని సాధించేందుకు దోహదపడ్డాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం పూర్తయినా, కొత్త ఆశయాలతో ముందుకు సాగేందుకు పాఠశాల సిద్ధంగా ఉందన్నారు. విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, ఈ పాఠశాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. క్రీడా విభాగంలో విద్యార్థులు నియోజకవర్గ స్థాయి లో ప్రతిభ చాటారన్నారు. పాఠశాలలో నిర్వహించిన అంతరంగిక క్రీడా పోటీలు, సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల స్ఫూర్తిని మరింత పెంచాయని తెలిపారు. హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సమాజానికి సేవ చేయడంలో ముందుంటుందని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడుగా నిలుస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిర్రం





**అశ్వారావుపేట రూరల్ మార్చి 27 నవభూమి:** ముస్లిం సోదరులకు అతి పవిత్ర మాసంగా చెప్పబడే రంజాన్ నెలలో కఠోర ఉపవాసం చేసే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన బిర్రం వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా వినయకపురం కాలనీలో గల మసీద్ లో ముస్లిం మత గురువులతొ ప్రత్యేక ప్రార్ధనలు చేసి వారితో కలిసి ఇఫ్తార్ విందు చేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు . సాజిద్ (సదర్ ), మహ్మద్ ఖశిం, హాఫీజ్, వలిపాషా, పాషా, అన్వర్, ఖాదర్, జిలానీ, షుకుర్, సయ్యద్ లాల్, అబ్దుల్ రెహ్మాన్ (చిన్నపెంటు), బాష్లి, యాకూబ్ పాషా(బబ్లూ), అహ్మద్, మజీద్, మౌలాలి, జిలానీ, అఫ్జల్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామస్తులు, లోకం సాంభశివరావు, ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, దిడ్డి వీరబాబు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ పాని కలసిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి



**పాల్వంచ మార్చి 27 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి గురువారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో త్వరలో ప్రారంభం కాబోతున్న సమ్మర్ క్రీడా క్యాంపులకు క్రీడా సామగ్రి, వివిధ విభాగాల్లో శిక్షణ ఇచ్చే కోచెస్ కి గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ విన్నపానికి సానుకూలంగా స్పందించి నట్టు తెలిపారు. సింగరేణి తో పాటు ఇతర సంస్థలు సహకారంతో పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీసి, వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి జిల్లాకి, రాష్ట్రానికి, మంచి పేరు తీసుకరవడానికి కృషి చేస్తామని డాక్టర్ యుగంధర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాసపల్లి రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ కాశీ హుస్సెన్, జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ, సింగరేణి ఉమెన్స్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ సావిత్రి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సీనియర్ కోచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- ఉపాధ్యాయుని భార్య మరణానికి ప్రభుత్వమే భాధ్యత వహించాలి
- పిఆర్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి వెంకటేశ్వరరావు, బి రవి
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
- తహసీల్దార్ కు వినతిపత్రం అందించిన నాయకులు





**పాల్వంచ మార్చి 27 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం నుండి రావలిసిన పెండింగ్ బిల్లులు సరైన సమయంలో రాక పోవటం వల్లనే ఓ ప్రభుత్వం ఉపాధ్యాయ కుటుంబంలో విషాదం చోటు చేసుకుందని, ఆ ఉపాధ్యాయుని భార్య మరణానికి ప్రభుత్వమే భాధ్యత వహించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి వెంకటేశ్వరరావు, బి రవి ఆరోపించారు. గురువారం ఉపాధ్యాయుని భార్య అంత్యక్రియలలో పాల్గొన్న అనంతరం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో పాల్వంచ మండల శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్స్ అన్ని చెల్లించాలని ఎర్రటి ఎండలో మిట్ట మధ్యాహ్నం కూర్చొని నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ డబ్బులు రాక, మెరుగైన వైద్యం అందక, ఉపాధ్యాయుని భార్య మృతి చెందడం విచారకరమన్నారు. ఈ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులు ఆదాయపు పన్ను చెల్లించిన తర్వాత మిగిలిన సొమ్ము జెడ్పి జిపిఎఫ్ ఖాతా లోదాచుకోవడం జరుగుతుందని, వాటిని విద్యకు, వైద్యానికి, గృహ నిర్మాణానికి, తీసుకునే వెసులుబాటు ఉన్నదన్నారు. దరఖాస్తు చేసుకున్నా 15 రోజుల లోపట వారి ఖాతాలో డబ్బులు జమ చేయాల్సి ఉన్నదని, కాని ఖాతాలో జమ కాకపోవడం వల్లనే ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం, అన్యాయం జరుగుతుందన్నారు. వీటితో పాటుగా, టిఎస్ జి ఎల్ ఐ, ఎస్ ఎల్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ కూడా సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. స్థానిక జెడ్పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పొదిలి సత్యనారాయణ భార్య పొదిలి లత దీర్ఘకాల అనారోగ్యంతో భాదపడుతుండడంతో మెరుగైన వైద్యం కోసం జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, సరండర్ లీవ్ కు దరఖాస్తు చేసుకున్నారని, సంవత్సరం గడిచిన డబ్బులు రాకపోవడంతో మెరుగైన వైద్యం అందక గురువారం మృతి చెందటం జరిగిందన్నారు. దాచుకున్న సొమ్ము అవసరాలకు అందక నిండు ప్రాణం కోల్పోవడం పట్ల పి ఆర్ టియు సంఘం ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించింది. ఈ మృతికి ప్రభుత్వమే భాధ్యత వహించాలని, ఇది హృదయ విషాదకర సంఘటన అని విచారాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి శ్రీనివాసరావు, భూక్యా శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంఘమేశ్వరావు, పాల్వంచ మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, సుధాశ్రీ, పద్మజ, టేకులపల్లి మండల అధ్యక్షులు ఈ మోతిలాల్, బూర్గంపాడు మండల అధ్యక్షుడు శంకర్, పిఆర్టియు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు

# మిరియాల ఫ్రాన్సిస్ గృహానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు

- చిన్నారులను ఆశీర్వాదించిన దొండపాటి వాసు, మంగిలాల్







**జూలురుపాడు,మార్చి 27 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన మిరియాల ఫ్రాన్సిస్ పెద్ద కుమారుడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మిరియాల కిరణ్ కుమార్ సోదరుడు వినోద్ కుమార్ ఇంటిలో ఆయన కుమారులు లెనిన్,కార్తిక్ ల పంచకట్టు వేడుక గురువారం జరిగింది. ఆ శుభ కార్యానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) హాజరై చిన్నారులను ఆశీర్వాదించి ఆశీస్సులు అందించారు.అదే కార్య క్రమానికి పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి చిన్నారులకు దీవెనలు అందించారు.వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగిలాల్, వేల్పుల నరసింహారావు,నర్వినేని పుల్లారావు,కాకర్ల మాజీ ఎం పి టి సి మిరియాల వెంకన్న,ఆర్ కే నాయుడు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ప్రియాంక,లక్ష్మి,దొండపాటి యూత్ సభ్యులు షఫీ,దినేష్, తది తరులు పాల్గొన్నారు.

# సర్పంచులు లేక కుంటుపడిన గ్రామ పరిపాలన, సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

## స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికల నిర్వహించాలి



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 27 :** రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన కొనసాగిస్తుందని బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు విమర్శించారు.బుధవారం మండల పరిధిలోని గుంటుపల్లిగోపవరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ఆగ్రామమాజీ సర్పంచ్ కోట శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి నిరంకుశ పాలన సాగిస్తుందని అన్నారు.ప్రశ్నిస్తున్న ప్రతి పక్షంని గొంతునొక్కుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు సర్పంచుల పెండింగ్ బకాయిలు గురించిఅసెంబ్లీలో కేటీర్ ప్రశ్నించగా ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క కేటీర్ పైఅనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.సర్పంచులను ముందస్తు ఆరెస్టులు చేస్తూ రాచరిక పాలన తలపిస్తున్నారని,సర్పంచ్ ల వ్యవస్థ లేక గ్రామ పాలన కుంటు పడింది. పాలన గాలికి వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు కమిషన్ ల కోసం పాకులాడు తున్నారని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని లేకుంటే తీవ్ర ప్రతిఘటనలు ఎదురవుతాయని ఎర్రుపాలెం సర్పంచుల సంఘం డిమాండ్ చేసింది.సమావేశంలో మాజీ సర్పంచులు యరమాల రేణుక, శీలం జయలక్ష్మి,శీలం రాధ,కొమ్మురి గోపాలరావు,కత్తి మోహనరావు,కన్నం, యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ శీలం కవిత,సేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అనుమోలు సాంబశివ రావు,సంక్రాంతి కృష్ణరావు, మల్లికార్జున రెడ్డి,శ్రీ పాలశెట్టి తిరుపతి రావు,యరమల కృష్ణారెడ్డి పాల్గొన్నారు

# ప్రతిజ్ఞ రచయితకు గుర్తింపు ఇవ్వాలి



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 27 :** పౌరల్లో దేశభక్తి సోదర భావం పెంచడానికి ప్రముఖకవి పైడిమర్రి వెంకట సుబ్బారావు రచించిన భారతదేశం నా మాతృభూమి ప్రతిజ్ఞ సందేశాన్ని విద్యార్థులలోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు వివిధ రూపాల్లో గత 12 సంవత్సరాలుగా జన విజ్ఞానవేదిక ప్రతినిధి ఎం రామ్ ప్రదీప్ అవిశ్రాంతంగాకృషిచేయడం అభినందించ దగ్గ విషయమని తాసిల్దార్ మన్నె ఉషా శారద అన్నారు.నిత్యం విద్యార్థులు పాఠ శాలల్లో ఆలపించే భారతదేశం-నా మాతృ భూమి ప్రతిజ్ఞ ను పైడిమర్రి వెంకట సుబ్బారావు రాశారని,ఆయన ఖమ్మం జిల్లాలో కూడా ప్రభుత్వ ఉద్యోగిగా పని చేశారని,ఎటువంటి గుర్తింపుకు నోచుకోని పైడిమర్రికి తగినప్రాచుర్యంకల్పించేందుకు కృషి చేయాలని రచయిత రాం ప్రదీప్ గురువారం తహసీల్దార్ ఉషా శారదకు వినతిపత్రం అందించారు.సందర్భంగా తాను రాసిన పైడిమర్రి జీవితచరిత్ర పుస్తకమునుతాసిల్దార్ కు బహుకరించారు.ప్రతిజ్ఞ రచయితకు దేశవ్యాప్తంగా గుర్తింపు రావడానికి తన వంతు కృషి చేస్తానని రామ్ ప్రదీప్ తెలిపారు.పౌరుల లో దేశభక్తి సోదర భావం పెంచడానికి చైనాలో దేశభక్తి గీతాలుఎన్నో ఉన్నాయని పైడిమర్రి తెలుసుకొని మన దేశంలోకూడా అటువంటి దేశభక్తిగీతాలుఉంటే బాగుంటుందని భావించి అవి సరళము గా మనసుకు హత్తుకునే రీతిలో ఉంటే ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా ఉంటాయని ఆశించి ప్రతిజ్ఞ గీతాన్ని 1962 సెప్టెంబర్ 17న పైడిమర్రి వెంకట సుబ్బారావు భారతదేశం నా మాతృ భూమి ప్రతిజ్ఞ రాశారని తెలిపారు.2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంత రం తెలంగాణ రాష్ట్రంలో జన్మించిన కవులకు,కళాకారులకు గుర్తింపుఇవ్వాల ని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయంతో పైడిమర్రి వెలుగులోకి వచ్చారని అన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి భవన కార్మికుల మృతి

- మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చెల్లించాలి



**బూర్గంపాడు మార్చి27 నవభూమి:** భద్రాచలంలో ఆరంతస్తుల భవనం కూలి ఆరుగురి భవన కార్మికుల మృతి అందరికీ విధితమే. ఈ కార్మికుల మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని నేషనల్ వైస్ చైర్మన్( హ్యూమన్ రైట్స్) మెండి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత శ్రీను అనే వ్యక్తి నేషనల్ సేవ ట్రస్ట్ పేరుతో పురాతన భవనంపై డబ్బు మదం అధికార బలంతో ఆరంతస్తుల భవనం నిర్మిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా ఆ భవనం కుప్పకూలి భవన కార్మికుల మృతికి కారకుడయ్యాడని హ్యూమన్ రైట్స్ మెండు భాస్కర్ మండిపడ్డాడు. బహుళ అంతస్తులు నిర్మిస్తున్నప్పుడు సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు గ్రామపంచాయతీ కార్యాలయం అతి సమీపంలో నిర్మిస్తున్న ఈ భవనం గ్రామపంచాయతీ ఈవోకి కనబడలేదా.! ఐటీడీఏ పిఓ కి కనపడలేదా.! ఆర్డిఓ కి కనపడలేదా.! భద్రాచలం నడిబొడ్డున అక్రమ నిర్మాణాన్ని అడ్డుకట్ట వేయలేకపోయారా.! ఈ మృతుల కుటుంబాలకు సమాధానం ఎవరు చెప్పాలి. ఒకరి స్వలాభం కోసం ఎన్ని ప్రాణాలు బలి తీసుకుంటారు శ్రీరామనవమికి ముస్తాబవుతున్నా భద్రాచలాన్ని, మృతుల భద్రాచలం గా మార్చింది ఎవరు? ఈ పాపానికి వడికట్టిందెవరు? అంటూ హ్యూమన్ రైట్స్ మెండి భాస్కర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారాన్ని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ భవన నిర్మాణ రెస్క్యూ ఆపరేషన్ 24 గంటలు పూర్తికాగా శిథిలాల కింద కొనుఊపిరితో ఉన్న కామేశ్వరరావును వెలికి తీసి హుటా హుటిన దవాఖానకు తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఆ శిథిలాల కింద ఇంకా ఎంతమంది కార్మికులు మృతి చెంది ఉంటారో తెలియని ప్రశ్న, ప్రమాదం పెద్దదైనప్పటికీ ప్రాణ నష్టం తక్కువ జరిగితే బాగుంటుంది అని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరచి బహుళ అంతస్తులు నిర్మించే వారిపై కొరడా జులిపించి తగిన చర్యలు ఈ సందర్భంగా వేడుకుంటున్నారు. మృతులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# చట్టాల మీద అవగాహన ఎంతో అవసరం



**కొత్తగూడెం మార్చి 27 నవభూమి ప్రతినిధి:** పిల్లలు పెద్దలు అన్న బేధం లేకుండా చట్టాల మీద ముఖ్యంగా పోక్సో చట్టాల మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని షీ.టీం ప్రత్యేక అధికారిణి రమాదేవి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ 12 వ వార్డు రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో జరిగిన అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు. మైనర్ బాలికలపై వారి ఇష్టంతో లేదా ఇష్టం లేకుండా ఏ పరిస్థితుల్లో మగవారి మీదే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితురాలు మైనర్ అయితే తల్లిదండ్రులు ఎలాంటి భయం లేకుండా పోలీసులను ఆశ్రయించాలని, వారి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి తెలియజేయబడవని తెలిపారు. టీచర్లు, తల్లిదండ్రులు తమ పిల్లలకు సమాజంలోని మంచి చెడుల గురించి అవగాహన కలిగించడం వల్ల నేరాలను అరికట్టేందుకు వీలు ఉంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, విద్యార్థులు సెల్ ఫోన్ లను జ్ఞాన సముపార్జన కోసం మాత్రమే వినియోగించాలి అని, చిన్ననాటి నుంచే వారికి నైతిక విలువలు కలిగి జీవించే లా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, రాజు, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, నీలా, లక్ష్మీ ప్రసన్న, నుసరత్, సల్మా, ఖాజా తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయండి

- అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయపరమైన స్కిల్ మాట్రిక్స్ అమలు పరచండి
- యాజమాన్యం రాజు లాంటిది తలుచుకుంటే కార్మికుల భవిష్యత్తును మెరుగుపరుస్తుంది
- కంపెనీ అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికులు కీలక పాత్ర పోషిస్తుంటారు
- కార్మికుల శ్రమను గుర్తిస్తే దానికి తగిన ప్రతిఫలాన్ని చూపిస్తారు



**బూర్గంపాడు మార్చి 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలో సారపాక గ్రామంలో గల ఐటీసీ పరిశ్రమలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్ ల ఆధ్వర్యంలో ఐటిసి హెచ్ ఆర్ మేనేజర్ చాంద్ పాషా కి మెమోరాండం అందజేయడం జరిగినది. ఇటీవల కాలంలో స్కిల్ మ్యాట్రిక్స్ అమలుపరిచారు. స్కిల్ మాట్రిక్ అమల్లో అనేక అవకతవకలు జరిగాయని చాలామంది అర్హులైన వారికి స్కిల్ మాట్రిక్స్ అందని ద్రాక్ష ల మారిందని సింగమనేని ప్రసాద్ వాపోయారు. యాజమాన్యం రాజు లాంటిది అలాంటి యాజమాన్యం తలుచుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయగలరని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో అమలైన స్కిల్ మాట్రిక్స్ లో అర్హులైన చాలామంది కార్మికుల పేర్లు లేకపోవడంతో వారి శ్రమకి తగిన ఫలితం అందట్లేదని కన్నీరు మున్నీరు అవుతున్నారు అని ఆయన వాపోయారు. ప్రొడక్షన్ వృద్ధి చేయడంలో కాంట్రాక్టు కార్మికులు అధిక శాతంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన యాజమాన్యానికి మరొకసారి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్కిల్ మాట్రిక్ అమలు చేస్తే వారు ఆనందంతో రెట్టింపు ఉత్సాహంగా పనిచేస్తూ కంపెనీ ప్రొడక్షన్ పెంచుతూ మరింత ఆదాయాన్ని చేకూర్చే విధంగా అడుగులు వేస్తారని ఆయన తెలియజేశారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఐటిసి ముందుంటుందని వారి మంచి కోసం ఏం చేయడానికి అయినా వెనుకాడ పోమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల కష్టం నుండి పుట్టినదని వారి శ్రమను యాజమాన్యం గుర్తించాలి లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నేరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోటమర్తి శ్రీనివాస్, స్వామి గౌడ్, ఎండి సాజిద్ కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, జాయింట్ సెక్రటరీలు అనిల్ శర్మ, ఉపేందర్, గౌతమ్, నాగరాజు, తోకల నరేష్ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చిన కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు



**గార్ల, నవభూమి, మార్చి 27:** వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా మహిళా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు గురువారం తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్స్ జనరల్ క్యాటగిరి నాలుగు మంజూరు కాగా ఎస్సీ లకు ఒకటి, పవర్ స్ప్రేయర్లు నాలిగిటిలో ఎస్సీ -1, ఎస్టీ -1, రోటో వేటర్స్ మంజూరైన నాలుగు ఎస్టీ లకు కేటాయించగా సీడ్ కమ్ ఫర్టి లైజర్ డ్రిల్ మంజూరురైన ఒకటి జనరల్ రైతులకు, డిస్క్ హారో ఎం బి ప్లవ్ మూడు జనరల్ రైతులకు, ఒకటి ఎస్సీ లకు కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. ఈ పరికరాలు కావాల్సిన మహిళా రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ పనిముట్లకు ట్రాక్టర్ ఆర్ సి పుస్తకంతో ఈనెల 28వ తేదీ సాయంత్రం లోగా గార్ల రైతు వేదిక లో దరఖాస్తులు అందించాలని రామారావు కోరారు

## అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి నలుగురు స్పెషలిస్ట్ వైద్యులు



**అశ్వారావుపేట టౌన్ మార్చి 27 నవభూమి:** ప్రైవేట్ ఆసుపత్రులకి దీటుగా రోజు రోజుకి అభివృద్ధిలోకి దూసుకు పోతున్న అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకరంతో జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ ప్రత్యేక చొరవతో డి సి హెచ్ ఎస్ రవిబాబు కృషితో స్పెషలిస్ట్ వైద్యుల ను తీసుకువచ్చారు. గైనకలెజిస్ట్ ఒకరు, మత్తు డాక్టర్ ఒకరు, పిల్లల డాక్టర్ ఒకరు, ఎముకల డాక్టర్ ఒకరు, మొత్తం నలుగురు స్పెషలిస్ట్ వైద్యులు జాయిన్ అయ్యారు. వచ్చిన స్పెషలిస్ట్ వైద్యులు ఎపుడు హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారు అని మెడికల్ సుపెరడెంట్ .రాధ రుక్మిణి అన్నారు.

## నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు, అధికారులకు అభినందనలు: వేముల నరేష్





**అన్నపురెడ్డిపల్లి మార్చి 27 నవభూమి:** మండల పరిధిలోని నర్సాపురం (రాజపురం) గ్రామ పంచాయతీలో వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము అని పంచాయితీ కార్యదర్శి మోటర్లు రిపేర్ వుండటంతో ఉన్నత అధికారులు దృష్టికి తీసుకుపోవడంతో ఎంపీడీవో మహాలక్ష్మి ఎంపీఓ షబనా స్పందించి వాటిని గురువారం రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు అందించడం జరిగింది. గ్రామంలో పంచాయితీ కార్యదర్శి పాషా ఎంతో ఉత్సాహంగా పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చుతూ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు ఏరులై పారుతున్న ముందస్తుగా నీటి సమస్య రాకుండా రెండు మోటర్లు రిపేర్ చేయించడం పట్ల గ్రామ ప్రజలుతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు ఆయనకు అభినందనలు తెలియజేశారుగత వారం రోజులు క్రితం నీటి సమస్య గురించి ముందస్తు తీసుకోవాలని కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు కోరగా అధికారులు మండలంలో నీటి సమస్య రాకుండా కదిలి రాజాపురం గ్రామంలో రెండు మోటర్లు రిపేర్ చేయించి ప్రజలకు నీటి సమస్య రాకుండా చేయడం అభినందనీయం. మండలంలో నీటి సమస్య కోసం వెంటనే కదిలిన అధికార యంత్రాంగం మండలంలో వున్న ప్రధాన సెంటర్ లో గల చేతి పంపులు కూడా రిపేర్ చేయించి ప్రజలకు చేతి పంపు నీళ్ళు అందించాలని కోరుతున్నారు.

## కుప్పకూలిన భవనంలో నష్టపోయిన బాధితులకు తగిన పరిష్కారం చేయాలి

- ఘటనా స్థలాన్ని బాధిత కుటుంబాలను పరామర్శించిన
- బిఆర్ఎస్ నాయకులు రాంప్రసాద్





**భద్రాచలం మార్చి 27 నవభూమి ప్రతిదినిధి:** భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం కూలి ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను ప్రభుత్వాన్ని రకాలుగా ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50 లక్షల పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణానికి మధ్యలో అధికారులు ఆపివేయమని నోటీసులు ఇచ్చిన అడ్డదారిలో భవన నిర్మాణం చేపట్టిన శ్రీపతి శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. నోటీసులు ఇచ్చినప్పటికీ అధికార పార్టీ మంత్రుల అనుచరుల అండదండలతో యదేచ్చగా భవన నిర్మాణం సాగిస్తున్నారని, ఈరోజు ఈ ప్రమాదానికి కారణం ఎవరు బాధ్యత వహించాలని అన్నారు. అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా అనుమతులు రద్దు చేసిన పనులు నిలిపివేయడంలో అధికార యంత్రాంగం కూడా విఫలమైందని ఆరోపించారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, సరైన నష్టపరిహారం అందించే వరకు బాధితుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, గుంజా ఏడుకొండలు, కాసిపోయిన మోహన్ రావు, ఇమంది నాగేశ్వరరావు, నాగరాజు, తాంద్ర ప్రసాద్,డానియల్ ప్రదీప్, గోసుల శ్రీనివాసరావు, బద్ది బాబి, కీసర యువరాజు, తూతిక ప్రకాష్, మహిళా నాయకులు పూజల లక్ష్మి, స్రవంతి, ప్రియాంక తదితరులు ఉన్నారు

## నేడు దక్కన్ సర్దార్ జమలాపురం కేశవరావు వర్ధంతి



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 27 :** దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ స్ఫూర్తితో చాలా మంది పోరాడారు. అటువంటి వారిలో సర్దార్ జమలాపురం కేశవరావు ఒకరు. 1908 సెప్టెంబర్ 3న నిజాం సంస్థానంలో తూర్పు భాగాన వుండే ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెం గ్రామంలో జమలాపురం వెంకట రామారావు,వెంకట నరసమ్మ దంపతులకు తొలిసంతానంగా జమలా పురం కేశవరావు జన్మించారు.వీరిది సుసంపన్న మైన జమీందారీ వంశం. ఎర్రుపాలెంలో ప్రాథమిక విద్య అనంతరం హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. 1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు 1930 వ సంవత్సరంలో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో స్వాతంత్ర పోరాటానికి మరింత ఉత్తేజితు డయ్యారు. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా'ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేయటంలో ప్రముఖ పాత్ర వహించారు. భారతావనికి సర్దార్ (ఉక్కు మనిషి) ఎవరంటే వల్లభాయ్ పటేల్ పేరు చెబుతారు.అలాంటి యోదుడే దక్కన్ భారత్‌కు సర్దార్‌గా వినతి కెక్కిన వీర యోధుడు జమలాపురం కేశవరావు. 'కాయకష్టం తప్పదాయె.....కష్ట ఫలితం దక్కదాయే పిడికెడన్నం దొరకదాయె..... పిల్లపాపలు పస్తులాయే'ఇది ఆనాటి హైదరాబాద్ నిజాం రాజ్యంలోని రైతు కుటుంబాల దుస్థితి.అనేక మంది తినడానికి తిండి లేక పస్తులుంటున్న రోజులవి.తెలంగాణ అన్నదాతలను నిజాం అధికారులు పీల్చి పిప్పి చేస్తున్న వైనాన్ని ఆయన కళ్లారా చూసిండు. అందుకే తెలంగాణపల్లెల్లో దుష్ట చతుష్ట యం దేశముఖ్,మాలీ పటేల్,పోలీసు పటేల్,పట్వారీలవ్యవస్థల నుంచి ప్రజల ను విముక్తులను చేయడమే ప్రధాన కర్తవ్యంగా కేశవరావు ఉద్యమించారు. ఆయనకు చిన్నప్పటి నుంచి పచ్చని పొలాలన్నా,కాయకష్టం చేసే రైతులన్నా ఎంతో అభిమానం.నాడు హైదరాబాద్ రాష్ట్రంలో రైతులు కఠిన దారిద్ర్యం అనుభవించేవారు.భూస్వాముల నుంచి భూమిని కౌలుకు తీసుకుని కాయ కష్టం చేసేవారు.పంటపండక పోయినా భూస్వాములకుకౌలు మాత్రం చెల్లించా ల్సిందే.అటువంటి పరిస్థితులలో కేశవ రావు ప్రజలను చైతన్య పరచి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు.సర్దార్ జమలాపురం కేశవరావు ఆధ్వర్యంలో 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువ లేనిది.దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు కారాగారశిక్ష విధించింది. యావత్ భారతదేశం స్వేచ్ఛా వాయువు లు పీల్చు కోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు వంటి ఉద్యమ నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం.నిజాం సంస్థానం భారత దేశము లో విలీనమైన తరువాత,1952లో కేశవ రావు రాజ్యసభకు ఎన్నికయ్యారు.తన కడుపు నిండిందా లేదా అన్నది పట్టించు కోకుండా ఎదుటివాడు తిన్నాడా లేదా అని నిత్యం ఆవేదన చెందేవారు.అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్' అని కూడా పిలుచుకుంటారు.ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ తొలి అధ్యక్షు డిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కేశవరావు మూఢాచారాలను,దౌర్జన్యా లను చిన్నతనం నుండే ఎదురించారు. అధికారం నెరపడంఇష్టంలేని గ్రామాధికారి పుత్రుడు ఉస్మానియాలో బిఏ చదువు తున్నరోజులలో వందేమాతరం ఉద్యమం వచ్చింది.ఆ ఉద్యమంలోపాల్గొన్న ఆయన బిఏ పూర్తి చేయకముందే ప్రజా రంగంలోకి దిగారు.చివరికి ఏమిఆశించకుండా ప్రజల కోసం పోరాడి,పోరాడి తీవ్ర అస్వస్థత కారణంగా 1953 వ సంవత్సరం మార్చి 29న పరమపదించారు.ఆయన స్ఫూర్తితో ఖమ్మం జిల్లాలో ఇప్పటికీ ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆయన జన్మస్థలం ఏర్రుపాలెంలో ఆయన మీద ఉన్న అభిమానంతో దండెం సత్య నారాయణరెడ్డి-అలివేలు దంపతులు సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కాలేజీ డిగ్రీ, కాలేజీలు స్థాపించి వారి వారసులతోనే ఎర్రుపాలెం మండల ప్రాంత విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యకు అవకాశం కల్పించారు.ప్రతి సంవత్సరం ఆయన జయంతి,వర్ధంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుంది.ప్రముఖ సాహితీ వేత్త ఎం రామ్ ప్రదీప్ సౌజన్యంతో.

## హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 27 మార్చి-** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం బ్యాలెట్ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలో మొత్తం ఓటర్లు 91 మంది ఉండగా అందులో 88 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల్లో పాల్గొనడం జరిగింది..ఈ మేరకు కోర్టు ప్రాంగణంలో అడ్వకేట్లు బార్ అసోసియేషన్ కమిటీ హాల్ నందు తమ ఓటు హక్కును వినియోచ్చుకుని తమ గెలుపు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు, ఈ ఎన్నికలను ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్ , వైస్ ప్రెసిడెంట్ గా సతీష్, జనరల్ సెక్రెటరీగా నరేష్ , జాయింట్ సెక్రటరీగా అంజయ్య , తెలిపారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి



**కారేపల్లి, నవభూమి, మార్చి27 :** మేతకు వెళ్ళిన దుక్కిటెద్దు విద్యుత్ఘాతంతో మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం సూర్యతండాలో చోటు చేసుకుంది. చంద్రాళ్లగూడెంకు చెందిన అజ్మీర రామ్య కి చెందిన దుక్కిటెద్దు బానోత్ రెడ్డి పత్తి చేనుకు వెళ్ళింది.ఆ చేనులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తాకి అక్కడి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దును పంచాయతీ కార్యదర్శి భార్గవి పరిశీలించారు. రూ.60 వేల విలువైన దుక్కిటెద్దు మృతి చెందటంతో రైతు దిగాలు పడ్డాడు. రైతును ఆదుకోవాలని తోటి రైతులు ప్రభుత్వాన్ని కోరారు

## వార బంది అమలు తీరును పరిశీలించిన అధికారులు







**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 27:** మండల పరిధిలోని గుదిమళ్ళ, వెంకటగిరి గ్రామాలలో వార బంది అమలు తీరును వ్యవసాయ శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు గురువారం సంయుక్తంగా పరిశీలించారు. సాగు నీటి అవసరాలు, మొక్క జొన్న కోతల వివరాలను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి పంట పొలాలను సందర్శించి రైతులకు వరి యాజమాన్య పద్ధతులను వివరించారు. అదేవిధంగా క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారి, లష్కర్ ల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ క్షేత్ర పర్యటనలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.సరిత, మండల వ్యవసాయ అధికారి జె.ఉమానాగేష్, ఇరిగేషన్ ఏఈ సీతారాం ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆదర్శ్, లష్కర్ మోహనరావు, రైతులు దగ్గుపాటి కృష్ణ, దవిర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్నూరుకాపు సంక్షేమ సంఘం మద్దతు

- జర్నలిస్టులకు బ్రాహ్మణ సమాఖ్య అర్చక సంఘం ఆశీర్వాదం

**కొత్తగూడెం మార్చి 27 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టులు తమ ఇండ్ల స్థలం కోసం చేస్తున్న నిరసన కార్యక్రమానికి కొత్తగూడెం మున్నూరు కాపు సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం గంగాబిషన్ బస్తీ లో జర్నలిస్టులు చేస్తున్న నిరసన కార్యక్రమ శిబిరాన్ని కాపు సంఘం నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం కొత్తగూడెం అధ్యక్షుడు కాసా హనుమంతరావు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. నిత్యం 24 గంటలు సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జర్నలిస్టులు , వారే ఇండ్ల స్థలాల కోసం ఆందోళన చేయడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వారికి సాధారణ రేట్ తో ఇండ్ల స్థలాలు ఇచ్చి వారి చిరకాల వాంఛను తీర్చాలని కోరారు. భవిష్యత్తులో జర్నలిస్ట లు చేపట్టే ప్రతీ కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్, పట్టణ కార్యదర్శి లింగాల గోపాల కృష్ణ, నాయకులు మహాలక్ష్మి సత్యనారాయణ, మత్తిని నాగేశ్వర్ రావు, రాయనర్సు, కందుకూరి గణేష్ , బండి విజయ భాస్కర్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య మద్దతు కొత్తగూడెంలో జర్నలిస్ట లు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఫోన్ లో జర్నలిస్టులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సాధారణ రేట్ కు జర్నలిస్ట లకు స్థలం ఇవ్వాలని అదే సముచితమని అన్నారు. రూ.23 కోట్లు చెల్లిస్తే స్థలం అప్పగిస్తామని అధికారులు చెప్పడం దుర్మార్గమన్నారు. ఈ అంశం ను కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ లు ధర్మపురి అరవింద్, రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర , వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జర్నలిస్టులకు బ్రాహ్మణ సమాఖ్య అర్చక సంఘం ఆశీర్వాదం

ఇండ్ల స్థలం కోసం తాము చేస్తున్న కార్యక్రమం విజయవంతం కావాలని, సంకల్పం సిద్ధించాలని వేద పండితులు, బ్రాహ్మణ పెద్దలను కోరగా అందుకు వారు అంగీకరించి జర్నలిస్టుల వద్దకు వచ్చి ఆశీర్వదించారు. వేద మంత్రోచ్చారణలతో ఎటువంటి ఆటంకాలు లేకుండా సకాలంలో వారు చేపట్టిన కార్యక్రమం విజయం సిద్ధించాలని అశీర్వదించారు. టీజీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ డిస్టిక్ కార్యదర్శి రమేష్ నాయక్ సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు... జర్నలిస్టుల న్యాయమైన కోరికను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు











# మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

- సహాయక చర్యలు ముమ్మరం చేయాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు
- బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్డీవో కి వినతి పత్రం అందించిన సిఐటియు బృందం



**భద్రాచలం మార్చి 27 నవభూమి ప్రతినిధి:** భవన నిర్మాణ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ నాయకత్వ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించి అందుతున్న సహాయక చర్యలపై అధికారులతో మాట్లాడి అనంతరం బాధిత ఉపేందర్ కామేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి భవన నిర్మాణ కార్మికులతో కలిసి భద్రాచలం ఆర్డీవో దామోదరావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముదం శ్రీను లు మాట్లాడుతూ సంఘటన జరిగి 24 గంటలు గడిచిన సహాయక చర్యలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆరోపించారు. నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మించి కార్మికుల చావుకు కారణమైన సంబంధిత శ్రీపతి పై హత్య కేసుని నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గడిచిన 24 గంటల నుండి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పెద్దల నుండి గాని అధికారుల నుండి గాని ఎటువంటి భరోసా లేకపోగా కనీసం బాధిత కుటుంబాలకు మంచినీళ్లు ఇచ్చిన నాధుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మిస్తుంటే చోద్యం చూసిన గ్రామపంచాయతీ కార్యదర్శి నీ వెంటనే విధుల నుండి తొలగించాలని కోరారు. కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి నాయకులు వై వి రామారావు పారిల్లి సంతోష్ కుమార్ సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సిఐటియు పట్ట నాయకులు అప్పారి రాము ఏ రత్నం చాట్ల శ్రీనివాసరావు భూపేందర్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు వీరస్వామి రాంబాబు రాముతోపాటు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు